Andhra Jyothi
(SEM)

18/4/14



# శ్రీ సాయిరామ్‌లో ముగిసిన జాతీయ సదస్సు

ఆంధ్రజ్యోతి, చెన్నై: నగరానికి చెందిన శ్రీ సాయిరామ్ ఇంజనీరింగ్ కాలేజ్ అనుబంధ సంస్థ శ్రీ సాయిరామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో రెండు రోజుల జరిగిన జాతీయ సదస్సు గురువారం ముగిసింది. 'స్ట్రక్చరల్ ఈక్వేషన్ మోడ్యూల్ (ఎస్ఈఎం) యూజింగ్ ఎస్పీఎస్ఎస్ అండ్ ఏఎంఓఎస్ ఫర్ క్వాంటిటేటివ్ డేటా అనాలిసిస్' పేరుతో 16,17 తేదీల్లో తూర్పు తాంబరం లోని కాలేజ్ ఆవరణలో నిర్వహించిన జాతీయ సదస్సులో పలు వర్సిటీలు, కాలేజీలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు వర్సిటీ తన ప్రకటనలో తెలిపింది. గురువారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో అన్నామలై వర్సిటీకి చెందిన డాక్టర్ ఎ.జాన్ విలియం ఫెలిక్స్ ముఖ్య అతిథిగా హాజరై సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. దేశంలో నిర్మాణం పెరుగుతోందని, భారీ భవనాల నిర్మాణానికి సంబంధించి మరింత పరిశోధనలు జరగాలని, అందుకు వర్సిటీ, పరిశ్రమవర్గాలు కలిసి ముందుకు సాగాలని ఫెలిక్స్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.



సదస్సులో ప్రసంగిస్తున్న నిర్వాహకులు